నవంబరు **28, 2002**

## శిధిలమయిన, చిరిగిపోయిన నోట్ల మార్పిడి సౌకర్యాలు

ప్రజా బాహుళ్యానికి ఇందుమూలంగా తెలియచేయునది ఏమనగా, శిధిలమైన, చిరిగిపోయిన నోట్లను మార్పిడి చేయడానికి, చెల్లింపులను స్వీకరించేందుకు ప్రభుత్వరంగ బ్యాంకులకు, కరెన్సీ చెస్టులు నిర్వహిస్తున్న ప్రైవేటు రంగ బ్యాంకులకు రిజర్వు బ్యాంకు అనుమతినిచ్చింది. ఈ నోట్ల మార్పిడి విలువల్ని రిజర్వు బ్యాంకు నోట్ రిఫండ్ రూల్స్, 1995 ననుసరించి చెల్లిస్తారు.

ప్రజా బాహుళ్యానికి మరింత మేలైన మార్పిడి సౌలభ్యాన్ని కలిగించే లక్ష్యంతో రిజర్వు బ్యాంకు ట్రిపుల్ లాకర్ రిసిప్టికల్ కవర్ల సౌకర్యాన్ని కలుగ చేసింది. ప్రజలు బ్యాంకు యొక్క ఎంక్వైరీ కౌంటర్ల నుండి తీసుకొన్నకవర్లలో తమ చిరిగిన, మాసిన నోట్లను ఉంచి, వాటి వివరాలను అందులో పేర్కొనవలసి ఉంటుంది.

అజిత్ ప్రసాద్

మేనేజరు

పత్రికా ప్రకటన 2002-2003/561.